31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 30 అక్టోబర్ 2025 | పేజీలు : 8

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆కలెక్టర్ పమేలా సత్పతి




**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 29 :** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 29 :** తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం అన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ పేర్కొన్నారు.



### కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి

## అధిక మొత్తంలో కేంద్ర నిధులు

- ◆15వేల విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- ◆అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- ◆కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ◆ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- ◆మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- ◆కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 29 :** పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్& మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్&మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు.ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తు న్నామని, అందుకు తగిన విధంగా 2లో

### 100 కోట్ల ఆస్తిని

## మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలి

- ◆యాజమాన్య హక్కులను కోర్టు ధృవీకరించలేదు
- ◆బాధ్యత గల పౌరుడిగా భూఆక్రమణను వెలుగులోకి తీసుకువచ్చా
- ◆కిబాల పత్రం 1975 వరకు ఎందుకు సమర్పించలేదు
- ◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 29 :** బాధ్యత గల పౌరుడిగా భూఆక్రమణను వెలుగులోకి తీసుకువచ్చానని, రూ.100 కోట్ల ఆస్తిని జగిత్యాల మున్సిపాలిటీ స్వాధీ నం చేసుకోవాలని, యాజమాన్య హక్కులను కోర్టు ధృవీకరించలేదని, కిబాల పత్రం 1975 వరకు ఎందుకు సమర్పించలేదని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్రోల్,డీజిల్,కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం సర్వే నంబర్ 138 లో 20 గుంటల స్థల వివాదంపై మున్సిపల్ వేసిన బాలే వీరేశం సబ్ కమిటీకి కూడా కిబాల సమర్పించ లేదని, యాజమాన్య హక్కులను న్యాయ స్థానంలో ధృవీకరించుకోలేద న్నారు. దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్య 2లో

### విద్యుత్ వినియోగదారులు

## అప్రమత్తంగా ఉండాలి

◆టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 29 :** మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని, విద్యుత్ వినియోగదారులందరు అత్యంత అప్రమత్తతతో ఉండి అవసర మైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ భద్రత కోసం పాటించవలసిన సూచనలు పాటించాలని, వర్షాలు పడుతున్న సమయంలో, లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్చు, మీటర్లు, ప్లగ్గు లేదా వైర్లు తాకవద్దని సూచించారు. ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్మన్కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశు వులను తీసుకెళ్లే వద్దని, పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉండేటట్లు చూడాలన్నారు. పొలాల్లో లేదా బోర్వెల్ వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్లు ఆన్/ఆఫ్ చేయవద్దని, విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉంటె వాటిని వినియోగం నుండి తొలగించాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకవద్దని సూచించారు.

## భారీ వర్షానికి అతలాకుతలమైన హుజురాబాద్

**-పలు కాలనీలోకి చేరిన వరద నీరు**





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 29 :** మెంథా తుపాను తాకిడికి హుజురాబాద్ అతలాకుతలమైంది. ఉదయం నుండి రాత్రి వరకు రాత్రి వరకు ఎడతెరపి లేకుండా భారీ వర్షం కురుస్తూనే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షానికి ఆయా కాలనీలోకి వరద నీరు చేరింది. మామిండ్ల వాడ, పద్మా నగర్, గాంధీనగర్, బుడిగ జంగం కాలనీలోకి నీరు చేరింది. పలుచోట్ల ఇళ్లలోకి వరద నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిలక వాగు ఉప్పొంగింది. దీంతో వరంగల్ రోడ్డులో భారీగా వరద నీరు చేరింది. మునిసిపల్ అధికారులు అప్రమత్తం అయ్యారు. మునిసిపల్ సిబ్బంది వరద నీరు చేరిన వీధుల్లో తిరుగుతూ ప్రోక్లైన్తో వరద నీటిని బయటికి పంపే ప్రయత్నం చేశారు. మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు. ఇంత భారీ వర్షాన్ని తామెప్పుడూ చూడలేదని హుజురాబాద్ పట్టణానికి చెందిన పలువురు తెలిపారు. ఇదిలా ఉంటే జిల్లాలో విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ పమేలసత్పతి గురువారం సెలవు ప్రకటించారు. మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని సహాయక చర్యలు రాత్రిపూట కూడా కొనసాగిస్తామని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

## క్రీడలలో కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

**-ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 29 :** క్రీడల సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఆర్జీ 3 ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు.సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న క్రీడలలో భాగంగా త్రి ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజి కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కాలు విరగడం జరిగింది.వెంటనే ఆయనను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి సీఎంఓ తో మాట్లాడి అంజి గారికి మెరుగైన చికిత్స అందించేందుకు కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కి రిఫరల్ చేయించారు. ఈరోజు కరీంనగర్ కి వెళ్లి అంజి ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలిపి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యజమాన్యాన్ని కలిసి మాట్లాడడం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్మికులు క్రీడల్లో పాల్గొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్యం కూడా ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పరామర్శించిన వారిలో ఐఎన్టిసి కేంద్ర కార్యదర్శి, జిఎం కమిటీ సభ్యుడు ఎల్లంకి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు

**మొదటి పేజీ తరువాయి...** సిబ్బంది వైద్యులను నియమించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు.పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని,నిధులు సమకూరుస్తానని వెల్లడించారు.ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజు వారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు,విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

### మెంథా తుఫాను నేపథ్యంలో..

## హుజురాబాద్‌లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 29 :** మెంథా తుఫాన్ నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు, రైతులు, పిల్లలు మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..హుజురాబాద్ నియోజకవర్గంలోని అధికారులంతా పూర్తి అప్రమత్తంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఏ విపత్తు తలెత్తినా తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాల న్నారు. సహాయక బృందాలనుసిద్ధంగా ఉంచాలని ఆర్డీవో తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ లకు సూచించారు. అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఆస్తి లేదా ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని, సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని, ముఖ్యంగా రైతులు పోలాల, బావుల వద్దకు బావల వద్దకు వెళ్లవద్దని, విద్యుత్ సంబంధ పరికరాలు ముట్టుకోవద్దని, వాగులు, కాలువలు దాటవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో తుఫాను కారణంగా భారీ పంట నష్టం జరిగిందని వరి, పత్తి, మిరప పంటలకు ఎక్కువగా నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు నష్టాన్ని అంచనా వేయాలని, రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

### తుఫానుకు నష్టపోయిన

## రైతులను ఆదుకోవాలి

**-ఎకరాకి రూ 40వేల నష్టపరిహారం చెల్లించాలి**

**-హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 29 :** మొంథా తుఫాను కారణంగా హుజురాబాద్ ప్రాంతంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి కోతకు వచ్చిన వరి, పత్తి తదితర పంటలకు ఎంతో నష్టం వాటిల్లిందని హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తుఫాను ప్రభావానికి కురిసిన వర్షాలతో కోతకు వచ్చిన వరి పంటలు, గింజలు నేలరాలి, పొలాల్లో నీరు నిలిచిందని ఇసుక మేటలు వేసిందని ఆయన వివరించారు. రైతులు ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి కుప్పలు పోశారని, కొన్నిచోట్ల రోడ్లపై ధాన్యం ఆరబెట్టారని, సకాలంలో కొనుగోలు జరగకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఉచితంగా టార్పలిను కవర్లు ఇచ్చి కోసి ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకార వర్షాలకు నష్టపోయిన రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు.

### సిద్ది పల్లె అభివృద్ధికి

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 29 :** కమాన్‌పూర్ మండలంలోని సిద్దిపల్లి గ్రామానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాద్లో కలిశారు.సిద్దిపల్లి గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ కుశనరవీలు కలిసి గ్రామంలో రోడ్లు సరిగా లేవని మురికి కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయని నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు . కమాన్ పూర్ పెంచికలపేట రోడ్డు శాల పల్లె కమాన్ పూర్ ల రోడ్డములలో వర్షం వచ్చినప్పుడు దాటుటకు ఇబ్బందిగా ఉందని వాటి ఎత్తు పెంచాలని, సిద్ది పల్లెకు ఒక కమిటీ హాల్ నిర్మించాలని, సిద్ది పల్లె, శాల పల్లె, బుర్రకాయలపల్లె గ్రామాల్లో రేషన్ షాపు లేక మూడు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందని వెంటనే రేషన్ షాపు మంజూరు చేయించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. దీనికి గాను మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు వారి పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలోని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నాయకులు పేర్కొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా నాయకుడి అరెస్టు

**-బంగారు, వెండి ఆభరణాలు, ఓ కారు, 2 ఫోన్లు, రూ.19 వేల నగదు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 29 :** జగిత్యాల జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో, మహారాష్ట్ర లోని పలు జిల్లాల్లో చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా నాయకుడైన మార్కులే అనిల్ ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, జగిత్యాల రూరల్ ఎస్ఐ ఎన్.సధాకర్, మెట్పల్లి ఎస్ఐ పి.కిరణ్ కుమార్లతో మూడు బృందాలను ఏర్పాటు చేసి నిందితున్ని అదుపులోకి తీసుకోవడానికి గాలింపు చేపట్టగా, బుధవారం నిందితుడు అనిల్ను అదుపులోకి తీసుకున్నామన్నారు. అక్టోబర్ 13న జగిత్యాల రూరల్ మండలంలోని థరూర్ గ్రామంలో వరుసగా నాలుగు ఇండ్లల్లో, మెట్పల్లిలోని ఓ వైన్స్ షాప్ వద్ద దొంగతనాలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న అంతర్రాష్ట్ర ముఠా నాయకుడు మార్కులే అనిల్ను బుధవారం అదుపులోకి తీసుకున్నామన్నారు .అతని వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలు,ఓ కార్లు,2 ఫోన్లు, రూ. 19వేల నగదును,దొంగతనాలకు వినియోగించిన మాస్కులు,గ్లాజులు, స్క్రూడ్రైవర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, జగిత్యాల రూరల్ ఎస్ఐ ఎన్.సధాకర్, మెట్పల్లి ఎస్ఐ పి.కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు విధిగా వేయించాలి

**-ఇబ్రహింపట్నం పశు వైద్యాధికారి డాక్టర్ శైలజ**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (29) :** పాడి రైతులు గాలికుంటు వ్యాధి టీకాలు విధిగా వేయించాలని,జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం పశు వైద్యాధికారి డాక్టర్ శైలజ అన్నారు .బుధవారం వేములకుర్తి గ్రామంలో పశువులకు టికాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుతూ ఇబ్రహింపట్నం మండలంలోని గ్రామాల్లో అక్టోబర్ 15 నుండి నవంబర్ 13 వరకు పశువులలకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయటం జరుగుతుందని.ప్రతి ఆరు మసాలాకొక సారి రైతులు విధిగా టీకాలు వేంచు కోవాలని,గాలికుంటూ వ్యాధి ద్వారా వచ్చే నష్టాలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రేమ్,గోపాలమిత్ర వేముల వాడ గంగారాం,పాడి రై తులు మెగిలి ఎసు,గురిజల భూమన్న,బర్మ కృష్ణంరాజు,అన్నరపు మల్లయ్య,కోటగిరి



మహేష్, రెడ్డవేన గంగారాజం ,దుపెట రాజం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన

# భోజనం అందించాలి



**-ఇబ్రహింపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (29) :** విధ్యర్డులకు నాన్యమైన భోజనం అందించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్ అన్నారు. మండలం లోని కోజన్ కొత్తూర్ గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గణేష్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజనం పరిశీలించి, అంగన్వాడీ కేంద్రం నీ తనిఖీ చేసి విధ్యర్డులకు మెను ప్రకారం భోజనం అందిచాలన్నిరు. అనతరం ఎర్దండి, కోజన్ కోత్తుర్ గ్రామలలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారుల తో పనులను వేగవంతం చేసుకోవలన్నారు. ఈకార్యక్రమం లో ఉపాధి హామీ ఎపిఓ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి లు రాకేష్, మనోజ్ లు పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరికి "జలకళ"



**-సదరు మాటు భ్యారేజివద్ద నిండు కుండల గోదావరి**

**-ఎగువ నుండి భారిగ వస్తున్న వరదనీరు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (29) :** మెంథా తుపాను ప్రభవంతో గత నాలుగు రోజులుగా కురస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతం నుండి వచ్చిన వర్షపు నీరుతో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా వరదనీరు ను గోదవరికి వదిలి వేయటంతో గోదావరికి జలకళ సంతరించుంది. నిర్మల్ జిల్లాలోని మామెడ మండలం పోన్ కల్- జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ములరాంపుర్ మధ్య నిర్మాణం చేసిన బ్యారేజీ వద్ద గోదావరి నది నిండు కుండను సంతరించుకుంది.మండలం లోని కోమటికోండాపుర్,ఎర్దండి, ములరాంపుర్, వేములకుర్తి,యామపుర్, ఫకిర్ కోండాపుర్ ధ్వార గంగనాల ఆయకట్టు ద్వారా నిరు తరలి వెల్లుంతుంది.భారిగ కురుస్తున్న వర్షాలతో మండలం లోని రైతులు పండిచిన వరి,మెక్కజోన్న పంటలు తడుస్తుడటం తో రక్షించు కునేందుకు రైతులు తిప్ర ఇక్కట్లు పడుతున్నారు.



# ఉపాధి హామి జిల్లా టెక్నికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (29) :** మహత్మగాంది జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకం జగిత్యాల జిల్లా టెక్నీకల్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పత్తిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిని బుధవారం ఇబ్రహింపట్నం మండలంలోని తిమ్మపుర్ గ్రామంలో ఇబ్రహింపట్నం మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేంధర్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి నియమకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో సల్ల గంగ నర్సయ్య, రాజేశుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా స్కాలర్షిప్ అందచేత




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామపుర్ గ్రామనికీ చెందిన శంకురి నవిన్ - లత కుమారుడు శంకురి నిఖిల్కు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చేతుల మీదుగా బుధవారం శ్రీ రాం లైఫ్ ఇన్సరెన్స్ కంపెనీ ద్వారా రుపాయలు 30 వేల చెక్కును నిఖిల్ కు అందచేశారు. విధ్యర్ధి నీఖిల్ పదవతరగతి లో 570 మార్కులు సాదిచి ప్రస్తుతం హైదరాబాద్ లో ని బాట సింగరారం లోని సిఓఇ కాలేజిలో చదువుతున్నడు అయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలేటి జనార్దన్,పలువురు గ్రామస్తులు అభినందించారు.

# మైనర్ అమ్మాయి ఆత్మహత్య... ప్రేమ పేరుతో వేధింపులు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 29 :** కోరుట్ల పట్టణానికి చెందిన మదినం నందీశ్వర్ అనే యువకుడు ఒక మైనర్ అమ్మాయిని ప్రేమిస్తున్నాను అంటూ వెంబడించి వేధించాడని, బెదిరించాడని సమాచారం. ఈ వేధింపులను మనసులో పెట్టుకున్న ఆ అమ్మాయి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు, ఆత్మహత్యకు కారణమైన మదినం నందీశ్వర్పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నిందితునికి ఏడాది జైలుశిక్ష, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 29 :** కులం పేరుతో దూషించి వృద్ధుడిపై దాడి చేసిన కేసులో నిందితుడైన ఆదె చందు అనే వ్యక్తికి ఏడాది జైలుశిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నీరజ బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2020లో మేడిపల్లి మండలం కల్వకోట గ్రామానికి చెందిన గోద వెంకటి అనే వృద్ధుడు గేదెలు జీవనం సాగించేవాడని, ఈ క్రమంలో ఆదే చందు అనే వ్యక్తి బైపై వేగం వచ్చి గేదెను ఢీకొట్టి గోద వెంకటితో వాగ్వాదానికి దిగి కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డాడు. గోద వెంకటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడైన ఆమె చందును కోర్టులో హాజరుపర్చగా, కేసును విచారించిన న్యాయమూర్తి నీరజ సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు ఆదె చందుపై నేరం రుజువుకావడంతో ఏడాది జైలుశిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్షపడడంలో కృషి చేసిన విచారణాధికారి డిఎస్పీ గౌస్ బాబా, పీపీ ఝాన్సీ, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ ఉదయ్, సిఎంఎస్ కానిస్టేబుల్ మమతలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ముదిరాజులు అన్ని రంగాలలో ముందు ఉండాలి

**-ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్**



**చురకలు విలేఖరి,మల్లాపూర్ అక్టోబర్,29 :** ముదిరాజులు పార్టీల కతీతంగా రాజకీయాల్లో రాణించి అన్ని రంగాలలో ముందుండాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసబ జిల్లా అధ్యక్షులు డా"సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాలలో పర్యటించారు.ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ బంధువులంతా పార్టీలకు అతీతంగా ఐక్యతగా ఉండి అన్ని రంగాలలో ముందుకెళ్లాలని, రాజ్యాధికార వాటా కోసం పోరాడాలి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు నెంబర్ స్థాయి నుండి జెడ్పిటిసి స్థాయి వరకు పోటీలో ఉండాలన న్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోయిని హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి దండవేని రాజేందర్, ఉస్కెల చిన్నయ్య మరియు పల్లి మధు ,బోండ్ల రవి, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ఏర్పాటు

**-కాల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 29 :** వరి ధాన్యం కొనుగోళ్ల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 18004256187 ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డీఆర్డీనో రఘువరన్, డిఎస్వో జితేందర్ రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన డిపిఓ రేవంత్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 29 :**

జగిత్యాల జిల్లా పంచాయితీ అధికారిగా బుధవారం వై. రేవంత్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే వెల్లడించిన గ్రూప్ 1 ఫలితాల్లో డిపివోగా ఎంపికై జగిత్యాల జిల్లా పంచాయితీ అధికారిగా నియమితుల య్యారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన డిపిఓ రేవంత్కు పంచాయితీ శాఖ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

**కలెక్టర్ను కలిసిన డీపీవో....**

బాధ్యతలు స్వీకరించి జిల్లా పంచాయితీ అధికారి వై. రేవంత్ బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ డిపిఓ రేవంత్ ను అభినందించి విధుల పట్ల బాధ్యతగా మెలగాలని, అంకితభావంతో పని చేస్తూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు.

# డాడీస్ రోడ్ స్టిక్కర్ ఓ రక్షణ కవచం



**చురకలు విలేకరి,బీర్పూర్,అక్టోబర్ 22 :** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ ఓ రక్షణ కవచమని సారంగాపూర్ ఎస్ఐ గీత రెడ్డి అన్నారు. బుధవారం సారంగాపూర్ పోలీస్ స్టేష న్లో డాడీస్రోడ్ ఫ్రాంచైజ్ను ప్రారం భించి క్యూఆర్ స్టిక్కర్లను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ వాహనాలకు డాడీస్ రోడ్ యాప్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసు కోవడం వల్ల 5 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రాలు భద్రపర చుట,రిమైండర్లు,లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజ నాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడ టమే డాడీస్ రోడ్ యాప్ ముఖ్య ఉద్దే శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ యాప్ జిల్లా సేల్స్ మేనేజర్ ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామి,ఎగ్జిక్యూటివ్స్ ప్రేమానందం, వెంకటేష్,గంగయ్య పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారు



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 29 :** విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎస్సై సుధీర్ రావు అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్లో పోలీస్ అమర వీరుల వారోత్సవాలలో భాగంగా సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు, ఆధునిక చట్టాలు మీద పోలీస్ కళా బృందం చేత పాటలతో అవగాహన సదస్సు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఎంచుకున్న లక్ష్యాన్ని పాఠశాల స్థాయిలోనే నిర్ణయించుకొని క్రమశిక్షణ,పట్టుదలతో, నిబద్ధతతో చదివితే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. చెడు అలవాట్లు కుపోకుండా విద్య పట్ల దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై దేవేందర్ నాయక్ ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ కుమార్,ఉపాధ్యాయులు,పోలీస్ కళా బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి





**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 29 :** పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ బుధవారం బిఆర్ఎస్వి, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకులు ఆవారి చందు ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కలెక్టరేట్ ఏవో షాదాబ్ హకీం కు వినతిపత్రం అందించారు. ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి సెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు సన్నిత్ రావు,మహేష్,సూర్య,మహేష్,ఎఐఎస్ఎఫ్ నాయకులు ఆక్రమ్ మాలిక్,గణేష్, రేవంత్, షకీబ్,సోహేల్,చరణ్,మణిదీప్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకోసం పనిచేసే వారినే గెలిపించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 29 :** కరీంనగర్ జగిత్యా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పనిచేసే నాయకులు, సమర్థులను ఎన్నుకోవాలని డైరెక్టర్ అభ్యర్థులు కూసరి అనిల్, మునిపల్లి ఫణిత, గాదే కార్తీక్, అక్కెనపల్లి కాశినాథ లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నల్లా గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కూసరి అనిల్ కుమార్, సిలిండర్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మునిపల్లి ఫణిత, గ్లాస్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అక్కేన పెల్లి కాశినాథులు ఓటర్లను కోరారు. బుధవారం అనిల్,ఫణిత,కాశినాథం,కార్తీక్లు జగిత్యాలలో ప్రచారం నిర్వహించి,ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు.నవంబర్ 1న జరిగే పోలింగ్లో ఓటర్లు పెద్ద ఎత్తునపాల్గొని తమకు మద్దతు తెలిపి గెలిపించాలని వారు కోరారు.

# ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 29 :** పాలకుర్తి మండలం కన్నాల జీడి నగర్ కు చెందిన ఈసారపు శివకుమార్ అనే యువకుడు ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈమేరకు బుధవారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు అత్యవసర పరిస్థితిలో ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా, విషయం తెలుసుకున్న శివకుమార్ స్పందించి వెంటనే ఆస్పత్రికి చేరుకొని రక్తదానం చేశాడు. ఇప్పటివరకు 78 సార్లు రక్తదానం చేసిన సామాజికవేత్త, కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి లక్ష్మీ నరసయ్యను ఆదర్శంగా తీసుకొని తాను సైతం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. కాగా శివకుమార్ ను కేకే క్యాపిటల్ చైర్మన్ కోట కుమార్, జెసిఐ ప్రతినిధి దేవి లక్ష్మీనరసయ్య లు ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలని, అంతేగాక ఎన్నిసార్లు రక్తదానం చేస్తే అంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు.

# కురుస్తున్న వర్షాలు... బెంబేలెత్తుతున్న రైతన్నలు...

**-వరి కోతలు ప్రారంభమైన ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 29 :** ఆరుగాలం కష్టపడ్డ రైతన్నలకు మళ్లీ వాయుగుండం రూపంలో రైతన్నలకు నష్టం వాటిలే పరిస్థితి నెలకొంది.వాయుగుండంతో కురుస్తున్న వర్షాలతో రైతులు బెంబేలెత్తుతున్నారు.మంగళవారం సాయంత్రం నుండి వర్షాలు ప్రారంభం కాగా కొన్నిచోట్ల వరి కోతలు ప్రారంభమై ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వేయడం జరిగింది.కమాన్ పూర్ మండలంలో 7600 ఎకరాల్లో వరి పంటను వేశారు.ప్రస్తుతం అవి పూర్తిగా కోత దశలో ఉన్నాయి.అకాల వర్షం కారణంగా రైతన్నల గుండెల్లో గుబులు ప్రారంభమైంది.ఇప్పటికే చాలా చోట్ల వరి కోతలు కాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతన్నలు ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేశారు. కమాన్ పూర్ మండలంలోని నాగారం, లింగాల గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రంలో ముందస్తుగానే వేయడంతో



భారీ వర్షం కారణంగా ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.అలాగే లింగాల శివారులోని 84 సర్వే నెంబర్లు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దీన్ని ఐకెపి వరి కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వం కేటాయించాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్నట్లు నాగారం మాజీ సర్పంచ్ సాగే శ్రీధర్ రావు తెలిపారు.అలాగే ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగు తుందని పాక్స్ కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్,ఐకెపి ఎపిఎం పద్మ తెలిపారు.రైతుల వరి ధాన్యం నల్లబడక ముందే వెంటనే వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. కాగా సింగల్ విండో మరియు ఐజేపీ ఆధ్వర్యంలో వారి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని పేర్కొన్నారు.

**వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి**

**నిమ్మతి శ్రీనివాస్ రైతు గుండారం**



కమాన్ పూర్ మండలంలో వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతు నిమ్మతి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.భారీ వర్షాలకు ముందే వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వేశారని రైతు పేర్కొన్నారు . ఆరుగాలం కష్టపడి పంటలు పండించుకుంటే ఈ నడుమంత్రపు వర్షాలతో తమకు తీవ్ర నష్టం వాటిలను ఉందని ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని కోరారు.

**రైతులకు నష్టం వాటిల్లకుండా చూస్తాం.**

**సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు**



మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు నష్టం వాటిల్లకుండా చూస్తామని వ్యవసాయ సహకార పరిపత్తి సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కరరావు తెలిపారు. వర్షం కారణంగా ధాన్యం తడిస్తే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత మాదేనని అన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖలో డిపిసి నియమించండి ప్రమోషన్లు ఇవ్వండి

**చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 29 :** వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈరోజు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు అడిషనల్ కమిషనర్ సెక్రటరీ గీత లకు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కలిసి నాలుగు రిప్రెజెంటేషన్ ఇవ్వటం జరిగింది వాణిజ్య పనుల శాఖలో కొన్ని సంవత్సరాల నుండి ప్రమోషన్లు లేక ఉద్యోగులు మానసికంగా కుమిలి పోతున్నారు కనుక వాణిజ్య పన్నుల శాఖలో వెంటనే డిపిసి కమిటీని నియమించి ఉద్యోగులకు వెంటనే సీనియార్టీ ప్రకారం అర్హతల ప్రకారం రోస్టర్ ప్రకారం వెంటనే ప్రమోషన్లను ఇవ్వాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఎస్కే జలాల్ విక్టర్ పాల్ కమిషనర్ సెక్రటరీలకు విజ్ఞప్తి చేశారు అలాగే వాణిజ్య పనుల శాఖలో పని చేస్తున్న వారిని కొంతమంది ఉద్యోగుల కు గత బోధన్ చాలాన్ కేసులలో కూడా సస్పెండ్ చేసిన వారిని తిరిగి వెంటనే ఉద్యోగాలలో తీసుకోవాలని చాలా సంవత్సరాల నుండి సస్పెన్షన్లో కొనసాగుతున్న వారిని బోధన్ చాలన్ కేసులో ఉన్న ఉద్యోగులకు విధులలో చేర్చుకున్న తర్వాత ఇంకోరిని కొనసాగించాలని మరియు కొంత మంది ఇటీవల తెలంగాణలో సస్పెండ్ అయిన కూడా వెంటనే విధులలో



తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది మరియు 317 జీవో ద్వారా ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన వారు అనారోగ్యాలతో పాటు వారి కుటుంబాల లో తల్లిదండ్రులు అత్తమామలు అనారోగ్యాలతో మానసికంగా కుమిలిపోతున్న వారిని ఆదుకోవడానికి 317 జీవోలో బదిలీ అయిన ఉద్యోగులు కోరుకున్న ప్రాంతాలకు డిప్టేషన్లపై వెంటనే వారికి కూడా నియమించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు వాణిజ్య పనుల శాఖ అడిషనల్ కమిషనర్ సెక్రెటరీ గీత లకు కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది అలాగే తెలంగాణ రాష్ట్రమంతటా వాణిజ్య పనుల శాఖలో డివిజన్లలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ లకు సీనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ నుండి డి సి టి ఓ డి సి టి ఓ నుండి సీటు ఓ ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు వాణిజ్య పనుల శాఖ అడిషనల్ కమిషనర్ సెక్రటరీ గీత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు



మా వంతు కృషి చేస్తామని సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నిస్తాను తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ బృందానికి హామీ ఇచ్చారు ఇదే సందర్భంగా ఈనెల వాలంటరీగా పదవి విరమణ పొందుతున్న వనజ దేవికి శాలువాతో సన్మానం చేసి ఇప్పటివరకు వివిధ హోదాలో కొనసాగుతూ ఉద్యోగుల పని చేసి నందుకు వనజకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అభినందనలు తెలిపారు అలాగే తెలంగాణ వాణిజ్య పనులశాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు అలాగే తెలంగాణ వాణిజ్య పనుల శాఖ అడిషనల్ కమిషనర్ సెక్రెటరీ గీత కూడా హుస్సేన్ శాలువాతో సన్మానం చేసి స్వీట్ బాక్స్ అందించటం జరిగిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఓన్ ప్లేట్ డ్రైవర్లు



**చురకలు ప్రతినిధి,హనుమకొండ అక్టోబర్ 29 :** ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి ఇంటి వద్దే ఉంటున్న హనుమకొండలోని బాలసముద్రంకు చెందిన డ్రైవర్ రాళ్లబండి యకాంబరంచారికి ఓన్ ప్లేట్ డ్రైవర్ మిత్ర బృందం తరపున 19వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పల్లెర్ల యాకుబ్ అధ్యక్షతన తన డ్రైవర్ల మిత్ర బృందంతో కలిసి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తోటి డ్రైవర్ ను ఆదుకోవడం మా అందరి బాధ్యతగా భావించి ఆర్థిక సహాయం చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పి అశోక్, ఎం మహేష్,వి నవీన్, కృష్ణ,ఎస్ చిరంజీవి,ఎం రమేష్,ఏ రాజేందర్,సిహెచ్ రంజిత్, బి విజయ్,డీజే నరేష్,ఏ గణేష్, కె ప్రవీణ్,సురేష్,జి పరశురాములు,ఎస్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలు...

**-గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు**



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 29 :** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతి సందర్భంగా జాతీయ భద్రత,శాంతి భద్రతల పరిరక్షణ పై వ్యాసరచన పోటీలు స్థానిక పోలీస్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి,ఎస్ఐ ఆవుల తిరుపతి అందజేశారు.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు ఏదైనా మంచి లక్ష్యాన్ని ఎన్నుకొని దానిని సాధించడానికి కృషి చేయాలని విద్యార్థి జీవితంలో ఎలాంటి కేసులు నమోదు కాకుండా చూసుకోవాలని సత్ ప్రవర్తన తో మెలగాలని.గంజాయి మత్తుమందులకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,అధ్యాపకులు విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.

# బేగంపేట ఐకెపి విద్యుత్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

**-విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 29 :** రామగిరి మండలం బేగంపేటలోని నూతన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ రామగిరి ఏఈ మహేందర్ రెడ్డి తెలిపారు.ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం ఐకెపిని సందర్శించారు.నూతన ఐకెపి కేంద్రంలో ఆరు లెవెన్ కేవీ స్తంభాలు ఆరు ఎల్టీ స్తంభాలతో విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏఈ తెలిపారు. కార్యక్రమంలో రామగిరి మండల విద్యుత్ శాఖ అధికారులటు పాటు స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శివ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మంత్రి శ్రీధర్ బాబు ఐకెపి కేంద్రానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**- సీపీ గౌష్ ఆలం**



**చురకలు విలేఖరి,కరీంనగర్, టౌన్, అక్టోబర్, 29 :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, బుధవారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోగల అస్త్ర కన్వెన్షన్ హాలు నందు రక్తదాన శిబిరం (బ్లడ్ డొనేషన్) కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 ఇండో - చైనా సరిహద్దుల్లో (లధక్ ) లో జరిగిన సంఘటనలో 10 మంది జవానులు మృతి చెందినందున ప్రతీ సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన పోలీసు అమరవీరుల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నా మన్నారు. అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణార్థం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలను భగస్వామ్యులను చేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీని ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను నిర్వహించే విధానాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు అమరవీరులను స్మరిస్తామన్నారు. ఇందులో భాగంగా మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడుతుందన్నారు. తలసీమియా బాధితులకు ఎంతో అవసరమన్నారు. సామజిక బాధ్యతతో అందరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా 160 యూనిట్లను సేకరించామని, సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేశామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించను న్నట్లు పోలీస్ కమీషనర్ గౌష్ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు,ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు,ఏసీపీలు వెంకటస్వామి,విజయకుమార్, యాదగిరిస్వామి లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి లతో పాటు వివిధ పలు సంస్థల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కమాన్‌పూర్ ఎంపీడీవో ప్రియాంక బాధ్యతలు స్వీకరణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 29 :** కమాన్‌పూర్ మండల ప్రజా పరిషత్ అధికారిగా సాదినేని ప్రియాంక బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ గతంలో పెద్దపల్లి ఇన్చార్జి ఎంపీడీవో గా ఉండగా ఆయనను యధావిధిగా పెద్దపల్లి లోనే ఎంపీడీవోగా నియమించారు. కాగా ఇక్కడ ముత్తారం ఎంపీడీవో గంగాల లలితను ఇన్చార్జి ఎంపీడీవోగా నియమించారు. దీంతో లలితను డి ఆర్ డి ఏ అడిషనల్ పీడీగా నియమిస్తూ పెద్ద పల్లికి బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు ఎంపీ ఓ మారుతి కార్యదర్శులు అంబటి శంకర్ , రామ్మోహన్, టైపిస్ట్ సుజాత, సిబ్బంది సుమన్ మేడగొని శ్రీనివాస్ లు పూల భోగి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాల్లో చెత్త చెదారం లేకుండా చూడాలి

**-డిఎల్‌పిఓ కొమురయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 29 :** గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని మంథని డిఎల్పిఓ కొమురయ్య అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో వైకుంఠధామం సెగ్రియేషన్ షెడ్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యం చేయించాలని అన్నారు. మురుకు కాల్వలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల నివారణ చేయాలని అన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ మారుతి గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ కారోబార్ బర్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడి మోక్షం పొందడానికి గజేంద్ర పారాయణం చేయాలి

**-గురువు తరువాతే భగవంతుడు**

**-బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రే పల్లి మహేశ్వర శర్మ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీసరస్వతి గోవిందరాజుల చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 65వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ మద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞాన్ని మంగళవారం బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రిగారి ప్రియ శిష్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రే పల్లి మహేశ్వర శర్మ గజేంద్రమోక్షం, శ్రీకృష్ణుని జననం, ఆంభరీశుని కథలను కళ్ళకు కట్టినట్టు బోధించారు, రాచర్ల ఇందిరా రాణి శ్రీకృష్ణుని జోల పాట పాడి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి 56 రకాల నైవేద్యాలను సమర్పించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో సుమారు 800 మంది భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు వితరణ చేసి అనంతరం మద్యాహ్నాం భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామా పురోతులు రాచర్ల దయానంద్ శర్మ, వేములవాడ సత్సంగ సదనం నిర్వాహకులు భూపతి సార్, భక్త సంఘం ప్రతినిధులు రామ్ రెడ్డి గుండం రాజి రెడ్డి అనంతరెడ్డి సంజీవరెడ్డి కిషన్ రెడ్డి ధ్యాప దేవయ్య యాదవ్,నగుబోతు లక్ష్మీనారాయణ గుప్తా,రాము గుప్తా గంపనాగేంద్రం గుప్తా బొంధుగుల మార్కండేయ గుప్తా, బండారి బాల్రెడ్డి,నంది కిషన్, మేగీ నరసయ్య, మహిళా ప్రతినిధులు అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు, స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# రాష్ట్ర అభివృద్ధిలో, సామాజిక సామరస్యంలో యువత భాగస్వాములు కావాలి

**-రక్తదానం అనేది మహెూన్నత సేవతో సమానం**

**-పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపీఎస్**



**చురకలు ప్రతినిధి గోదావరిఖని (కమాన్ పూర్) అక్టోబర్ 29 :** అమరవీరుల త్యాగాలకు నివాళిగా జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యం లో మెగా రక్తదాన శిబిరం. ఓపెన్ హౌస్ కార్యక్రమం. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ ఇందారంలోని మహి ఫంక్షన్ హాల్‌లో అమరవీరుల త్యాగాలకు నివాళిగా జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యం లో మెగా రక్తదాన శిబిరం,ఓపెన్ హౌస్ కార్యక్రమంకు అంబర్ కిషోర్ ఝూ,ముఖ్య అతిథిగా హాజరై మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి ఓపెన్ హౌస్,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్‌ల వల్ల కలిగే ఉపయోగాల గురించి,బీడీ టీమ్ ఎక్విప్మెంట్,డాగ్ స్క్వాడ్,ట్రాఫిక్



ఎక్విప్మెంట్,రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్,భరోసా,గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పలు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు,కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. సీపీ మాట్లాడుతూ...విధి నిర్వర్తనలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరు వదని,వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు,యువత సహకరించినప్పుడు పోలీస్ వారి ఉత్సాహం,విశ్వాసం రెట్టింపు అవుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మారుమూల ప్రాంతంలను పోలీస్ వారు సందర్శించడం,ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిం చడం ఒక పోలీస్ శాఖ తోనే సాధ్యం అవుతుంది అన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని దేశ రాష్ట్ర అభివృద్ధిలో, సామాజిక సామరస్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘవిద్రోక శక్తులు దేశంపై గాని రాష్ట్రంపైగా దాడీలకు పాల్పడినప్పుడు ఐక్యమత్యంగా ఉండి రక్షించుకోగలం అన్నారు. రాష్ట్ర, దేశ రక్షణ కోసం పోలీస్, ఇతర సెంట్రల్ అర్మడ్ ఫోర్స్ లలో ఉద్యోగాలను సాధించి రాష్ట్ర దేశ రక్షణ కొరకు దోహదపడటం, సహకరిం చడం చేయాలనీ కోరారు. రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణా పాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా ప్రజల అత్యవసర పరిస్థితి ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్త దాన శిబిరం లు ఓపెన్ హౌస్ లు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఇలాంటి సమయంలో మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో ఉన్న వారికీ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్.,మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ దేవేందర్, చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె నరేష్,జైపూర్ ఎస్ఐ శ్రీధర్,శ్రీరాం పూర్ ఎస్ఐ సంతోష్,లక్ష్మి ప్రసన్న, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మధ్య భారత్‌లో ఆదివాసి ప్రజల చంపడం ఆపండి

**-మావోయిస్టు పార్టీకి విజ్ఞప్తి**
**-మాజీ మావోయిస్టునేత దేవన్న**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 29 :** మిత్రులారా కామ్రేడ్స్ ఈ వార్త కొన్ని భయంకరమైన పెద్ద పెద్ద ఘటనలు నేను పరిశీలించినప్పుడు ఈ వార్త రాయవలసి వస్తుంది అని మాజీ మావోయిస్టు నేత ఉమ్మడి కమాన్ పూర్ రానాపూర్‌కు చెందిన ఎన్నికల రాజయ్య ఎలియాస్ దేవన్న పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు పార్టీ స్వయానా ముందస్తు ప్రకటించుకోన గన్ డౌన్ చేయడం జరిగింది.గన్ డౌన్ చేసిన కాలమంతా పోలీస్‌లపై దాడుల రాజకీయ హత్యలు పార్టీ వైపు నుంచి ఒక్కటి కూడా జరగలేదు అని తెలిపారు .పార్టీ అనుకున్నట్టు ఈ విషయంలో బాగానే ఉంది ఈ విషయాల పట్ల నాకు కూడా ఏం అభ్యంతరం లేదు అదంతా పార్టీ వ్యవహారం కాబట్టి అందులో నేను జోక్యం చేసుకో తలుచుకోలేదు అన్నారు ,కానీ మధ్య భారతంలో ఇన్ ఫార్మర్స్



పేరుతో కొట్టడం చంపడం అది ఆగలేదు అది కొనసాగింది.అని తెలిపారు.ఇన్ ఫార్మర్స్ ఇచ్చే సమాచారం మూలంగా పార్టీకి నష్టాల నుండి పెద్ద ప్రాణ నష్టాలు జరిగిన చరిత్ర మన ముందు చాలా ఉంది కానీ మిత్రులారా. పోలీసులు పెట్టే ప్రలోభాలు వాళ్ళ బెదిరింపులు డబ్బులు ఆశతో వారిచ్చే సమాచారంతో నష్టం జరుగుతుంది, కాబట్టి పార్టీ వాళ్లను కొట్టడం చంపడం జరుగుతున్న ప్రక్రియ,ఇదంతా బాగానే ఉంది ఒక విషయాన్ని గమనించండి అన్ని తెలిసి రాజకీయ అవగాహన ఉండి కావాలని ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న విషయాల పట్ల పార్టీ ఎందుకు ఆదివాసీలకు శిక్షలు విధించినట్లు పార్టీ నుంచి ద్రోహం చేసి బయటకు వచ్చిన వ్యక్తుల పట్ల ఎందుకు శిక్షలు వేయడం లేదు అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు అని పేర్కొన్నారు !ఒక విషయాన్ని ఈ మధ్యకాలంలో చాలామంది ప్రజా సంఘాల మిత్రులు సామాన్య ప్రజలు ఈ విషయాలు కొన్ని చర్చించుకుంటున్నారు.వేణుగోపాల్ భార్య ఒక బాధ్యత గల నాయకుని భార్య తను కూడా ఒక బాధ్యతల్లో ఉండి పార్టీ తుపాకులు పార్టీ సొమ్ములతో పారిపోయి నడిపించిన తతంగం పార్టీకి తెలిసిందే,తుపాకులు ఎత్తుకొని పోయిన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ సోను భార్య ను శిక్షిస్తామని ఎందుకు పార్టీ ప్రకటన చేయలేదని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.అట్లాగే మిత్రులారా సీసీ మెంబెర్స్,రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా కమిటీ సభ్యులు,కమాండర్స్ పార్టీ ఆయుధాలతో లొంగిపోపోడం విషయంపై పార్టీ ప్రజా ద్రోహులుగా విప్లవ ప్రతిఘాత్క వ్యక్తులుగా పార్టీ ఖండించింది.అందుకే ఒక చిన్న ఆదివాసి పేదవాడు ఇచ్చే పోలీస్ ఇన్ఫర్మేషన్‌గ భావించిపార్టీ అనేకమంది పై మరణశిక్షలు విధిస్తున్నారు, విప్లవ ద్రోహులు చేసిన నష్టం ఎంత గోరంగా ఉంటుందో రేపు ఇక ఎంత ఘోరంగా ఉంటుందో పార్టీకి తెలుసు విప్లవ ద్రోహం చేసిన చేయాలని చూస్తున్న పెద్ద నాయకులను వదిలిపెట్టి ఆదివాసులపై మరణ దండలు కొనసాగిస్తే ఇది ఏ న్యాయం కిందికి వస్తుంది అని ప్రశ్నించారు.ఈ విషయం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ లోతుగా ఆలోచించవలసిన అవసరం తప్పకుండా ఉంది అని సూచించారు ! ప్రస్తుతం విప్లవ సంక్షోభం గందరగోళం నాయకత్వమే పార్టీకి ద్రోహం తలపెడుతున్న ఈ కాలంలో ఆదివాసి ప్రజలు తెలిసి తెల్వక జరుగుతున్న తప్పులను కొంత సడలిస్తూ వారు నిజంగానే ఇన్ఫార్మర్స్‌గ మారి ఉన్నాడనుకుంటే గ్రామాల నుండి ప్రాంతాల నుండి వారిని బహిష్కరిస్తే మంచిది,కానీ విషయం కొంత ఇబ్బందిగా ఉన్నప్పటికీ అట్లా ఆలోచిస్తే ఈ ప్రత్యేక పరిస్థితులలో ఆదివాసి ప్రజల నుండి పార్టీపై గొప్ప విశ్వాసం పెరిగే అవకాశం ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-రొంపికుంట పంచాయతీ కార్యదర్శిను విధుల నుంచి తొలగింపు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 29 :** కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామ కార్యదర్శి ముల్మూరి తిరుపతిని విధుల నుండి తొలగిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులను బుధవారం జారీ



చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ముల్మూరి.తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు.వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న మొల్మూరి.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# దొంగ అరెస్ట్ 12 లక్షల రూపాయలు బంగారం సొత్తు స్వాధీనం

**చురకలు విలేఖరి,కరీంనగర్, టౌన్, అక్టోబర్, 29 :** కరీంనగర్ రూరల్, తీగలగుట్టపల్లి లోని రెవెన్యూ కాలనీలో ఈ సంవత్సరం ఫిబ్రవరి జూన్ నెలలలో ఒకే ఇంటిలో రెండు సార్లు దొంగతనం జరగగా కరీంనగర్ రూరల్ పిఎస్ లో కేసు నమోదు అయినది కాగా కరీంనగర్ సిపి గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ అట్టి దొంగతనంలను చేదించుటకై కరీంనగర్ రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి మరియు సిసిఎస్ సిఐ ప్రకాష్ గౌడ్‌లకు అప్పగించగా వారు ఈ కేసును ఛేదించారు, తీగలగుట్టపల్లి లోని రెవెన్యూ కాలనీకి చెందిన మహమ్మద్ ముస్తాక్ తండ్రి అక్బర్ అనునతడు ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ డాష్ రమ్మీ అను అప్లికేషన్ను తన ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని గత రెండు సంవత్సరాల నుండి ఆడుతూ అట్టి ఆటకు అలవాటు పడి లక్షల్లో నష్టపోయి అప్పులల్లో కూరుకుపోయి వాటిని తీర్చుటకు దొంగగా మారినాడు, వివరాల్లోకి వెళితే మహమ్మద్ ముస్తాక్ గత సంవత్సరం న్నర నుండి కోదాడ దగ్గరలోని మేళ్ల చెరువు వద్ద బాయిలర్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ డాష్ రమ్మీ ఆడుటకు అలవాటు పడి తన తల్లిదండ్రులకు తెలియకుండా తన స్నేహితులు మరియు తెలిసిన వారి వద్ద డబ్బులు అప్పుచేసి డాష్ రమ్మి అను ఆన్లైన్ బెట్టింగ్ యాప్ దానిలో ఆడి పోగొట్టుకొని తిరిగి చెల్లించలేక దొంగగా మారాడు ఇందుకోసం ఇదే సంవత్సరం ఫిబ్రవరి జూన్ నెలలో తాళం వేసి ఉన్న ఇండ్లను గుర్తించి తీగల గుట్టపల్లి లోని ఒకే ఇంట్లో రెండుసార్లు కిటికీ యొక్క గ్రిల్ తొలగించి ఇంట్లోకి చొరబడి బంగారం మరియు నగదును దొంగతనం చేసినాడు మరియు జూబ్లీ నగర్ లోని దర్గా సమీపంలో గల ఒక ఇంట్లోకి చొరబడి టీవీని దొంగలించినాడు. బంగారం ఇక్కడ ఎవరూ కొనక పోవడంతో కోదాడ వెళ్లి అక్కడ అమ్మడానికి ప్రయత్నించాడు అక్కడ కూడా ఎవరూ కొననందున తిరిగి తీగలగుట్టపల్లి కి వచ్చి కరీంనగర్ లో గాని వరంగల్ లో గాని మంచిర్యాలలో గాని అమ్ముదామని నిర్ణయించుకొని ఈరోజున తీగల గుట్టపల్లి లోని రైల్వే స్టేషన్‌కు వచ్చి బయట నిలబడి ఉండగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించుచుం డగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి మరియు సిబ్బంది పట్టుకొని అతని వద్ద దొంగలించబడిన సొమ్ము సుమారు 91 గ్రాముల బంగారం,5 వేల రూపాయల నగదు మరియు ఒక సెల్ ఫోను పోలీసులు స్వాధీనపరచుకొని పిఎస్ కు తిరిగి వచ్చి తదుపరి చర్య నిమిత్తం రిమాండ్‌కు తరలించనైనది,ఇట్టి దొంగతనంలో కేసుల్లోని నేరస్తుడైన మహమ్మద్ ముస్తాక్ ను పట్టుకున్న కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి సిసిఎస్ సిఐ ప్రకాష్ గౌడ్ ను ఎస్సై లక్ష్మారెడ్డి మరియు సిసిఎస్ హెచ్ సి ఎండి హసనోద్దీన్ పిసి ఎన్.శేఖర్ పిసి ఎండి ఖలీఫా రూరల్ హెచ్సి శ్రీరాములు పిసి సల్మాన్‌లను సిపి గౌష్ ఆలం ఐపిఎస్ గారు ఏసిపి విజయ్ కుమార్‌లు అభినందించినారు.సిబ్బందికి నగదు రివార్డును అందజేయనైనది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

**-లెక్చరర్లకు తగు సూచనలు చేసి విద్యార్థినులకు భరోసా కల్పించారు**





**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 29 :** గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన దృష్ట్యా కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి లెక్చరర్లకు సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించి విద్యార్థినులకు భరోసా కల్పించారు.కళాశాలలో వసతులపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సాయంత్రం విద్యార్థినులు ఇంటికి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు సుడా చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు పోలీసులు మెయిన్ గేటు వద్ద పర్యవేక్షణ చేసి విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.డీఈవో గంగాధర్,ప్రిన్సిపాల్ నిర్మల, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 29 :** శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ విజేతలకు సన్మానం బుధవారం సన్మానం చేశారు.

**విద్యార్థి దశ నుండే ప్రేమగా ఉండి సేవా భావం అలవర్చుకోవాలి**
**-శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామిపేర్కొన్నారు**

శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవ వేడుకల్లో భాగంగా గత నెలలో 8వ కాలనీలోని స్పందన స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలతో, శ్రీసత్యసాయి భగవాన్ జ్ఞాపికను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న శ్రీ సత్యసాయి సేవా సంస్థల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, 8వ కాలనీ సమితి కన్వీనర్ నూక రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఇతరులపట్ల ప్రేమగా మసులుతూ సేవా భావం అలవర్చుకోవాలని సందేశం ఇస్తూ, ఉత్సాహంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో వారందరూ శ్రీ సత్య సాయిబాబా వారి ఆశీస్సులతో ఉన్నత స్థాయిలో నిలవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవాసమితి సభ్యులు సుబ్బారావు, మల్లయ్య, బాణాల లక్ష్మీనారాయణ, ధరణి లక్ష్మణ్, ఆనంతుల రాజు, భాస్కర్, స్పందన స్కూల్ ప్రధానాచార్యులు ఓదెలు, రవీందర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానాచార్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నరహరిశర్మకు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్**





ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహుని కృపతో పుట్టి, అదే క్షేత్ర పావనత్వాన్ని తన జీవిత సారాంశంగా మలచుకున్న సాహిత్యాభిమాని, విద్యాసేవకుడు శ్రీ ఒజ్జల నరహరి శర్మ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ కావ్య పురస్కారాన్ని అందుకుని సాహిత్యరంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ధర్మపురి నరసింహుని భక్తిపారవశ్యంతో, సంస్కృతాంధ్రాల మాధుర్యంతో రచించిన ఆయన "ధర్మపురి వైభవం" కావ్యం ఈ గౌరవానికి పాత్రమైంది. ఈ కావ్యం ఆయన భక్తి, భాషా పాండిత్యం, సంస్కృత పట్ల మమకారం మరియు ధర్మపురి క్షేత్ర వైభవంపై లోతైన అనుభూతి ప్రతిబింబించింది.ధర్మపురి ప్రాచీన పుణ్యక్షేత్రంలో ఒజ్జల వంశానికి చెందిన శ్రీ నరహరి శర్మ ఒజ్జల రమాబాయి–లింగన్నల మనుమడిగా, శ్రీ ఒజ్జల రాజేశ్వరమ్మ–కోటయ్యల ప్రథమ పుత్రునిగా జన్మించారు.తన బాల్యంలోనే ధర్మపురిలోని శ్రీ వేంకటేశ్వర సంస్కృత పాఠశాలలో ప్రాథమిక,మాధ్యమిక విద్యను పూర్తిచేశారు.బాల్యదశ నుంచే పాఠశాల పఠనానికి తోడు తండ్రి పర్యవేక్షణలో వ్యవసాయం పట్ల ఆసక్తి కనబరిచి, కృషి,క్రమశిక్షణ,శ్రమ వంటి విలువలను జీవితంలో అంతర్మించు కున్నారు.శాస్త్ర పాండిత్యంపై ఉన్న సహజమైన ఆసక్తి ఆయనను తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద శాస్త్రవిద్య అభ్యసనకు నడిపించింది. ఆ తర్వాత హైదరాబాదు సీతారాం బాగ్‌లోని వేదాంతవర్ధిని సంస్కృత కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సంస్కృతం మరియు తెలుగు భాషల్లో ఎం.ఎ. పట్టాలను పొందారు. అనంతరం 1992లో కాకతీయ విశ్వ విద్యాలయం నుండి బి.ఎడ్ డిగ్రీ సాధించి విద్యాసేవకు మరింత నైపుణ్యాన్ని సేకరించారు.1966లో ప్రథమశ్రేణి తెలుగు పండితుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన నరహరి శర్మ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌గా 39 సంవత్సరాలపాటు నిర్విరామంగా సేవలందించి 2006లో విశ్రాంతి తీసుకున్నారు.ఆయన ఉపాధ్యాయ జీవితంలో విద్యార్థులకు పాఠ్యపరమైన జ్ఞానం మాత్రమే కాక, సంస్కారం, శ్రద్ధ, భక్తి, మనోధైర్యం వంటి విలువలను కూడా నాటారు. విద్యాసేవను ఆచార్యత్వముగా, ధర్మబోధనగా ఆయన భావించారు. విద్యార్థి దశ నుంచే సాహిత్యాసక్తి ఆయనలో పెరిగింది. సంస్కృతంలో "దత్తాత్రేయ సుప్రభాతం" రచించి తన కవిత్వ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆపై తెలుగులో "పంచ రత్నాలు" అనే ఖండికను రాసి భాషపై తన పటిమను చాటారు. ఆయన వ్యాసాలు ఆంధ్రప్రభ వంటి దినపత్రికల్లో ప్రచురితమై గోరా శాస్త్రి వంటి పండితుల ప్రశంసలను పొందాయి."స్రవంతి"మాసపత్రికలో ఆయన రాసిన"క్షుద్బాధ" గేయం పాఠకాదరణ పొందింది.సాహిత్యాభిరుచి,భక్తిశ్రద్ధల మేళవింపుతో ఆయన రచనలు శాస్త్ర బోధకంగానూ, ఆధ్యాత్మిక స్ఫూర్తిదాయకంగానూ నిలిచాయి. శృంగేరి పీఠాధిపతుల విజయ యాత్రలో జగద్గురువులు అభినవ విద్యాతీర్థ స్వామి మరియు భారతీతీర్థ మహాస్వాముల ఆశీర్వాదాలు పొందడం ఆయన జీవితంలో మరొక పుణ్యపుటగా నిలిచింది. దాదాపు ఐదేళ్లపాటు ఆ మహాస్వాముల ఆశీర్వచనాలను స్వీకరించి ధర్మపురి క్షేత్రాభిమానిగా,పీఠసేవకుడిగా సత్కార్యాలు చేశారు.ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయ శాఖ నిర్వహించే "ఆరాధన"మాసపత్రిక సంపాదక మండలిలో పది సంవత్సరాలపాటు సభ్యుడిగా విశిష్ట సేవలందించారు. అదే శాఖ నిర్వహించిన పరీక్షలలో, పాఠ్య ప్రణాళికా మండలిలో కూడా నిర్వాహక సభ్యునిగా ఉచిత సేవలు చేశారు.భక్తి, భాష, భూభాగం,భావయి ఒకే తంతువులో నడిచే ధర్మపురి క్షేత్రాన్నీ, శ్రీ నరసింహుని వైభవాన్నీ, భక్తుల విశ్వాసాన్నీ ఒకే కావ్యరూపంలో ఆవిష్కరించిన "ధర్మపురి వైభవం" ఆయన కృతుల్లో సార్వకాలిక స్థానం సంపాదించింది.ఈ కావ్యం సంస్కృతాంధ్రాల మిశ్రిత రూపంలో వెలువడి, పుస్తకం చివరలో తెలుగు మరియు ఇంగ్లీష్ భాషల్లో తాత్పర్యాలను సమర్పించడం ద్వారా పాఠకులకు సులభమైన అవగాహన కలిగించింది. ఇది కేవలం సాహిత్య కృతే కాదు, భక్తి, సాంస్కృతిక వారసత్వం, క్షేత్ర ప్రతిష్ఠల సమన్వయమూ.ఉపాధ్యాయుడిగా విద్యాభ్యాస సేవ,రచయితగా సాహిత్యసేవ,పీఠసేవకుడిగా ఆధ్యాత్మిక భాగస్వామ్యంఈ మూడు మార్గాల సమన్వయం శ్రీ నరహరిశర్మ జీవితానికి ప్రత్యేక ఆకర్షణ.ఆయన శ్రద్ధ, సాహిత్య పటిమ, నిబద్ధత, సమాజం పట్ల నిస్వార్థ దృష్టి, ధర్మపురి క్షేత్రంపై గల భక్తి అన్నీ కలగలిసి ఆయనను ఆదర్శ వ్యక్తిగా తీర్చి దిద్దాయి.ఈ ప్రతిభకు గుర్తింపుగా శ్రీ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023 సంవత్సరానికి ఆయన రచించిన "ధర్మపురి వైభవం" కావ్యాన్ని ఉత్తమ కావ్యంగా ఎంపిక చేసి పురస్కారంతో సత్కరించడం సాహిత్య రంగానికి గర్వకారణం. ఇది ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా ధర్మపురి సంస్కృతిక వారసత్వానికీ ఒక సాక్ష్యం.శ్రీ నరహరి శర్మ సాహిత్య సేవ నిరంతరంగా కొనసాగి, ఆయన కలం ద్వారా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహుని వైభవం మరింత విస్తరించాలని కోరుకుంటున్నాం. భక్తి, విద్య, సాహిత్యంఈ త్రివేణి సంగమంగా ఆయన జీవితం నిలిచి, తరాల తరాలకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29 :** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు .ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు,ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు .రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసు కోవాలని కోరారు.ప్రాణ,ఆస్తి,పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికీ తీసుకురావాలని సూచించారు.వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**కంట్రోల్ రూం అందుబాటులో..**

కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుంది. వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ఉందని. వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థుల విజయంలో

# ఉపాధ్యాయులదే కీలక పాత్ర

## -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 29 :** విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. హైదరాబాద్ బేగంపేట్ లోని ప్రముఖ విద్యాసంస్థ గీతాంజలి స్కూల్ వార్షిక వేడుక "ఆరోహణ -లెగసీ టు లైట్" కార్యక్రమంలో బుధవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గత 40 ఏళ్లుగా విద్యారంగంలో గీతాంజలి స్కూల్ సాధించిన విజయాలను కొనియాడిన ఎంపీ , "విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సమాజ సేవ, దేశాభివృద్ధి పట్ల బాధ్యతతో ముందుకు సాగాలి" అని విద్యార్థులను ప్రోత్సహించారు.తరతరాల విద్యార్థులను తీర్చిదిద్దిన గురువుల కృషి, పాఠశాల యాజమాన్యం నిబద్ధతను ఎంపీ అభినందించారు. విద్యతో పాటు విలువలపై దృష్టి పెట్టినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్‌పర్సన్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణాన్ని

# సుందర పట్టణంగా తీర్చిదిద్దుతా

## -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 29 :** పెద్దపల్లి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా అని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు.పెద్దపల్లి మున్సిపల్ కు మహర్దశ పట్టణ అభివృద్ధికి రూ. 62.23 కోట్లు మంజూరు అయ్యాయనిప్రజల అండతో రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చిమరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.: పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 732 ద్వారా రూ.62 కోట్ల23 లక్షలు మంజూరు అయినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వెల్లడించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యు ఐ డి ఎఫ్) ద్వారా ఇట్టి నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఇట్టి నిధులతో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఎనిమిది ప్యాకేజీల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ అమలు చేస్తున్నట్టు వివరించారు. రానున్న రోజుల్లో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కేంద్రమైనటువంటి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక సదుపాయాలను పెంచేందుకు శాయశక్తుల, సాధ్యమైనంత మేరకు కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అడిగిన వెంటనే నిధుల మంజూరు కి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేందుకు ప్రజల సహకరించాలని కోరారు. .

